# ఆదికవితో ఇంటర్వ్యూ

## 1

వందేవాల్మీకి కోకిలం! అని చేతులుజోడించింది.

ఆయుష్మతీ భవ? చిరంజీవ!

ప్రార్థించగానే, తలచగానే, దర్శనమివ్వటమేగాక ఇం టర్వ్యూకి గూడా అనుమతించారు మహానుభావా! ఈ జీవితంలో తెలియక చేసిన తప్పులు గూడా మీదయవల్ల వాత్సల్యదృష్టి వల్ల తుడిచి పెట్టుకు పోయాయి మహాకవీ! యెక్కువకాలం వ్యర్థం చేయను అర్థంగానివీ, వూహకందనివీ కొద్దివిషయాలే అడిగి తెలుసుకుంటాను నాకు అనుమతించిన కాలంగూడా తక్కువే. అని తలవంచి నమస్కారం చేసింది.

అలా నించోక్కర్లేదు తల్లీ! ఆతిన్నె మీదకూచో.

అమల కూచుని పెన్నూ నోట్‌బుక్ పైకి తీసింది.

యే విషయం మీద ప్రశ్న పరంపర వస్తుంది చిరంజీవీ!

రామాయణం మీదే మహాత్మా,

బాగా పఠించే గానంచేసే పారాయణచేసే అంతరార్థాలు వినే వచ్చావా చిరంజీవీ? అనడిగాడు ఆదికవి.

అంతేగాదు ఆదికవీ! తర్వాత తర్వాత వెలువడిన రామా యణాలు గూడా పఠించాను బాల్యంలో బాల రామాయణం గా యతీ్రి రామాయణం వంటివి గూడా పఠించాను స్వామీ నామరామాయణం కంఠోపాఠమైంది ప్రాంతీయభాషల్లో రచింప బడిన రామాయణాలు గూడా చదివాను మహానుభావా!

మరి అన్ని పఠించినా యింకాసందేహాలు కలిగాయా? విస్తృతంగా చదివితే సందేహాలు వాటంతటవే తీరిపో వాలే వ్యాఖ్యానాలుంటాయి యేమితెలియజెప్పాలి?

పరిశోధనచేసి విడుదల చేసిన సారస్వతం గూడా చదివాను మహాత్మా!

ఇంకా తెలియనివీ తెలుసుకోవాలనిపించేవీ వున్నాయన్నమాట అని నవ్వుతూ చూశాడు.

యెక్కువలేవు మొదటిది కొన్ని రామాయాణాలు విస్తృతంగా పెద్దగ్రంథంగా రచించారు. వాల్మీకిముని రామాయణం అంత పెద్దదా మీకాలంలో గానం చేయటమే ఆచారమని విన్నాను శతావతారాల రామాయణం అనే వ్యాసం గూడా చదివాను ఛందోబద్ధంగా కావ్యం అల్లింతే వల్లెవేసిగానం చేసి రక్తిగట్టించే వారనివిన్నాను అంత పెద్దకావ్యం గానం చేయగలరా?

అంత పెద్దదిగాదు కవులూ, గాయకులూవల్లెవేసి, కుశీలవులని యిద్దరు నేర్చి! గానంచేసేప్పుడు, మళ్లా మళ్లా పాడిర క్తిగట్టించేప్పుడు, తమకు నచ్చినవీ, ఆనందమిచ్చేవీ రక్తికట్టించేవీ, మూలగాథ మారిపోకుండా గానంచేస్తు వినిపించేవారు దానిని విని తామపట్టుకుని గానం చేసేవారు తమప్రదేశాలలో తమవారికర్థమయేట్టు వారిని రంజింపజేస్తు మరికొన్ని కూర్చి గూడా గానం చేస్తాం తమ కవిత్వ ప్రతిభ గూడా వెల్లడౌతుంది మూలంచెడదు అలామారుతూ పెరుగుతూ ఖండాంతరాలకు వెళ్ళింది ఆవెళ్ళింది దైవమే కథా రూపంలో వెళ్ళాడు.

అలా చూసినా మహాకవీ. మీరు ఇరవైనాలుగువేల శ్లోకాలతో రామాయణం పూర్తిచేశారనీ ఒకనాదబ్రహ్మ వాగ్గేయ కారకుడూ తానూ అన్ని కీర్తనలు అల్లాలని ప్రయత్నించాడనీ చదివాను.

అనాడు శ్లోకం అంటే రెండేపాదాలు అవీ చిన్న వే ఛందస్సు చెడగూడదు అందుకనిగూడా పెరిగింది.

రామాయణం అయోధ్యాకాండతో రామునికి పట్టాభిషేకం చేయాలనే ఆలోచనతో అదితప్పిపోవటంతో మొదలౌతుందని కొందరంటారు, అధ్యాత్మరామాయణంలో దేవతల వేడికోలు మీదా, భూదేవి భూభారం మోయలేక పోతున్నానని చెప్పు కున్నదనీ, వారి గోడువిని, తానుపుట్టి భూభారం తగ్గించి, అజ్ఞానాన్ని తొలగిస్తానని హరివూరడించి మాటిచ్చి పంపాడని వున్నది. శ్రీరామునీ గాంచేనూ! పార్వతీవినవే! మనకౌసల్యా ఆత్మారామునీ గాంచెనూ! అనేకీర్తన నేర్చాను యేదినిజం?.

నిదానంగా విన్నముని చెప్పాడు కవిత్వం అనేది ప్రజామరంజకం గావాలి అందుకని కవులు పండితపామరులను ఒకేసారి రంజింపజేస్తూ తమప్రతిభ చూపుతూ భాషాసౌందర్యం చూపుతూ కవిత అల్లుతారు యేదో ఒకకథ అల్లాలిగా, రామా యణం బాగానచ్చివుండాలి వారికి అంతరార్థం, శతావతారా లనే వ్యాసం చదివావన్నావు అజ్ఞానాన్ని పారద్రోలాలనీ, అధర్మాన్ని అణిచివేయాలనీ, తనసృష్టి మలినంలేకండా సుం దరతగా వుండాలనీ ఆత్మస్వరూపుని ఆశయం ఉద్దేశమనచ్చు పోనీ ఆపనిచేయటానికే భూమిమిద అవతరిస్తాడు కథ యొక్క డెందుకున్నా ఒకటే.

సీతాదేవి పుట్టుకను గురించి వివాదమున్నాది. అని నవ్వింది అమల.

వాల్మీకి మహర్షినవ్వాడు యేమని వాదించుకుంటారు! అనడిగాడు.

రామునికంటే ముందేపుట్టిందనీ, రామునికంటె పెద్దదనీ, రామునికి చెల్లెలేననీ, జనకమహర్షికి నాగేటిచాలులో దొరికిం దనీ, రావణునికి లంకలో, రావణుడు సహస్రదళకమలాలతో అమ్మవారిని పూజించేవాడు గనక కమలంకోస్తే దానిలో బంగారుబొమ్మగా దొరికితే రాజపురోహితులకూ, సలహాదారు లకూచూపితే అది దొరికినవేళ మంచిదిగాదు, లంకకు చేటు వస్తుంది కనక పారేయమంటే, వారి సలహాప్రకారం రావణుడు ఆ విగ్రహాన్ని పెట్టిలో వుంచి నదిలో వదిలేస్తే అపెట్టమిధులలో భూమిలో వుండి దిబ్బవేసిందనీ జనకమహర్షి యజ్ఞంచేతామని దున్నుతుంటే పెట్టదొలికిందనీ, దానిలోదొరికిన బిడ్డని, యజ్ఞ ఫల అని పేరు పెట్టిపెంచాడనీ, రావణునికూతురే అనీ, జనకుని పెంపుడుకూతురనీ చదివాను అని వూపిరితీసుకున్నాది.

వాల్మీకి మహర్షి వినోదంతో వింటూనవ్వుతూ అన్నాడు.

చాలాబావుంది కవిత్వం అంతకంటె సులభంగా తెలుసు కోవచ్చు సీతాదేవి అంటే భూమి అనుకుందాము అభూమిమీద అనార్యులు జీవిస్తుంటే, అర్యులు నిలువనీడలేక తినతిండిలేక, శత్రువులచే తరుమబడి నీడకై, తిండికై, స్థావరానికై దాడిచేసి అభూమిని అక్రమించారు అని చెప్పుకుంటే రామునికంటే ముందే సీతాదేవివున్నట్టి స్వంతభూమిని వదులుకోలేక అనార్యులు

ప్రాణాలకు తెగించి పోరాడి, తమస్థావరాన్ని గెల్చుకోవాలని చూశారు అందుకే నాకవసంలో సుందరకాండలో రావణుడు, సీతా? నువ్వు నాదానివే. అంటాడు. బాగున్నది మహామునీ తర్వాతి కవులుచాదస్తంగా మరీ పామరుల కోసం అల్లినట్టు అంత పెద్దచేశారేం రామాయణాన్ని?

నేను చాలా గుంభనగా కథనం అల్లాను అది అందరికీ అర్థంగావాలనే తాపత్రయంతో, అపుట్టినరాముడు పరబ్రహ్మమే నని అందరికీ అర్థంగావాలని. రావణుని తల్లి రావణుని జన్మ వృత్తాంతంచెపుతూ మత్స్యావతారం వర్ణించి ఆహరే రాముడని తెలియజెప్పినట్లూ యింకాఅలాంటి కథలూ చేర్చారు. దాంతో పెద్దదైంది.

ఇంటిగుట్టు లంకకుచేటని, విభీషణుడు పాయవడుతుంటే రాముడు రావణ సంహారం చేయగలిగాడని వాదుపుట్టిందేం మహర్షీ రాముడు పరబ్రహ్మమైతే శత్రుపుతమ్ముని సాయమెందుకూ? అపుడు రాముని విలువ పడిపోవటంలేదూ! అలాకథ అల్లారేం మహర్షీ?

రావణుని అజ్ఞానాని వర్ణించాలని అమార్గాన వెళ్లాను ఇగో, కోతులతో వచ్చిన మానవుడు రాజభ్రష్టుడుగెలుస్తాడా అని తనకు వరాలున్నాయి కాని నర, వానరులను మరిచిపోయాడు యెవరిని మించాడో వారిచేతే ఓడింపబడ్డాడు తమ్ముడు చెప్పాడు మనకు తగినంత ఆయుధ సంపత్తిలేదు ఒక్కస్త్రీకోసం దేశీయూ లంతాయుద్ధం చేయుటం తెలివుతక్కువ, ఆమెనిచ్చేసేయ్ అని తనజాతి నశించకుండా కాపాడాలనీ, లంకకోసం అన్న

లంకేశ్వరుడుగా వుండాలనే మంచి ఉద్దేశంతోనే చెప్పాడు తమ్ముడు రావణుడు అర్థం చేసుకున్నాడా? తమ్ముడిని దేశ బహిష్కారం చేస్తే శత్రువుతో చేయికలుపుతాడేమో అని ఆలోచించాడా? అది మూర్ఖత్వం, ఇలావుంటుందీ అని వర్ణించాను తెలిసి అవివేకంగా ప్రవర్తించే వాడిలావుంటాడని రావణుని సృష్టించాను చరిత్రలో రావణునివంటి వారున్నారే విభీషణుడు తనజాతిని, తన సంస్కృతిని, తమ భూమినీ నిలువుకోవాలనే అలాచేశాడుగాని తానురాజు కావాలనిగాదు అది వివేకం దూర దృష్టి రావణుని అజ్ఞానం రామునికి లాభించింది. బాగా చూపానా చిరంజీవి?

ఇప్పుబాగా అర్థమైంది మహర్షీ! కోతి అనీ, భూమిపుత్రి అనీ, జటాయువనీ, సంపాతి అనీ, లేడి అనీ అలాకల్పనచేస్తే సహజంగా వుంటుందా? లేక యేదైనా మరొక సాహిత్యం వల్ల ఇన్స్పిరేషన్ వచ్చి అలా అల్లారా?

ఇన్స్పిరేషన్ వల్లనే అల్లాను నేనుత్రయీనేర్చి పల్లించావని వినివుంటావు వేదాలలో పంచభూతాలని మానవులుగా వర్ణించారు వాయువు, అగ్ని మేఘాలూ యెండావానా, భూమి పంచభూతాలను మానవుల మవస్తత్వంతో పోల్చి గానం చేశారు పరబ్రహ్మం దశరథునికొడుకు రాముడైతే, భూమిపుత్రి సీతాదేవి మరుత్తుకొడుకు మారుతి, వాలి సుగ్రీవులు ఇంద్రుడు సూర్యాపుత్రులు అలా కల్పన చేయటమేకాక, ఉపనిషత్తుల లోని ముఖ్యాంశాలు మహాకావ్యానికుండాల్సిన నవరసాలు పశు పక్ష్యాదులను వాడుకోటం, పంచభూతాలను వాడుకోటం, ఒడ

వులవర్ణన, భూభాగవర్ణని, ఇవిగాక ఒకయోగవద్ధతిని గూడా నిక్షిప్తంచెసి పూర్తిచేశాను.

యోగవద్ధతి నిక్షిప్తమైందని పెద్దలవల్లవిన్నాను భారతం లో అరణ్యపర్వంలో రామాయణం మళ్లాగానంచేస్తూ వ్యాస భగవానుడు సుందరకాండ అనేకధను పేర్కొవలేదు. ఆకాండలో కుండలినీయోగం కథలాగా విచిత్రంగా గానం చేశాడు మహా కవి, అదిలేకపోయినా రామాయణం పూర్తి అవును అని తాను దాన్ని వదిలి పూర్తిచేశాడని చెప్పారు కాని మహర్షీ! ఒకచిన్న సందేహం?

అడిగి తెలుసుకో చిరంజీవీ? అని వాత్సల్యంతో చూశాడు ఆదికవి.

మీరు ఉత్తరరామాయణం అల్లారా? భారతంలో అరణ్య పర్వంలో వున్నపాయింట్ తీసుకుని మరొకకవి అంటున్నది అమల.

ఉండు చిరంజీవీ! అంత ఆయాసవడక్కర్లేదు, రామా యణము అనేది రాముని చుట్టూ తిరిగినకథ రామునిక తరవాత అనేదిలేదు అతడు విశ్వవ్యాపి నిత్యుడు, రాజ్యం, భార్యను కోల్పోయినా, ధీరుడై జయించి, రెంటినీ పొందాడు కష్టాలకు లొంగలేదు. అని అర్ధం చేసుకోవచ్చు, లేదామితి మీరిన వైరెన్సునీ, ప్రజాపీడననూ అజ్ఞానాన్ని తుడిచివేసి, పితృ వాక్య పాలన అనే మిషతో వెళ్ళి, దయాధర్మము, సత్యము జ్ఞానము వ్యాపింపజేశాడని చెప్పటంతో కథముగుస్తుంది నువ్వింకా వినిలేదేమో, చదవదేమోగాని చిరంజీవీ, రావణుడనే

చీకటితో రాముడనేవెలుగు పోరాడి రావణసంహారం చేసి చీకటి పోగొట్టటంతో కథముగుస్తుంది అదే ఆదిత్యహృదయం చెప్పదని ఆనాటి ఋషులు అంగీకరించారు. పామరులకోసం పుష్పక విమానంలో వచ్చి అయోధ్యలో పట్టాభిషిక్తుడైనాడని పూర్తిచేశాను.

చాలా తెలుసుకున్నాను, చాలా ఆనందం కలిగింది మహర్షీ! మరి సుందరకాండయెందుకల్లారు దానిని పారాయణ యెందుకు చేయలి? రామాయణమంతా చదువుతాము అశ్లీల వర్ణనలు చదివితే పుణ్యమొస్తుందా?

చిన్న పిల్లలడిగినట్లడుగుతున్నావు చిరంజీవీ!

మానాడు యోగం బాగా వ్యాప్తిలోవుండేది యేదో ఒక యోగంనేర్చి స్వాధీనం చేసుకుని, మానవుల శ్రేయస్సుకోసం ఉపయోగించేవారు, రామాయణం రామునిగురించి చెపితే సుందరకాండ, మూలాధార అనబడే శక్తినిగురించి గానం చేయబడింది శివశక్తులను కలిపేధ్యానించాలి అపుడు ఆనందం కలుగుతుంది రావణుడు శక్తిని ఆరాధించి శివుని నిరసించాడు శూర్పణఖ శివుని ఆరాధించి శక్తిని నిరసించింది. కనకవారికి పరిపూర్ణజ్ఞానం కలగలేదు తన ఆనందాన్ని అందరికీ పంచాలను కోటం ఔదార్యం అందరూయోగం నేర్వలేదు పట్టలేరు కనక కథలాగా చదివన్నా ఆనందిస్తారనే ఉద్దేశంతో, కుండలినీ యోగం పద్ధతి సుందర కాండలాగా గానంచేశాను అకాండ యెక్కువ ఆనందమే యిచ్చింది మానవులచు కాదా చిరంజీవీ!

ఆకాండ చదివితే పారాయణ చేస్తే యోగం పట్టినట్టే అని నా ఉద్దేశం హనుమ, వెళ్ళినపని నెరవేర్చుకొచ్చాడు ఆనవాలిచ్చి రాముని అనుగ్రహం పొందాడు అలాగేమీపనులు గూడా దైవానుగ్రహం వల్ల నెరవేరుతాయని నాఅభిప్రాయం మంచి విషయాలు తెలుసుకున్నావు సీతారాములు నిన్ను కనిపెట్టి కాపాడుతూ వుంటారు చిరంజీవీ.

వందేవాల్మీకి కోకిలం. సామాన్యురాలికోసం మీకాలం వెచ్చించారు మహర్షీ! ధన్యవాదాలు.

శుభం భూయాత్ అని ఆదికవి అదృశ్యుడైనాడు,

[[•]]